ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 29.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 77వ గణతంత్ర దినోత్సవాల ముగింపును పురస్కరించుకుని బీటింగ్ రీట్రీట్ వేడుక ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్ వద్ద జరిగింది.

2. ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వాన్ని ప్రోత్సహించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రూపొందించిన నిబంధనలు , 2026ను నిలిపి వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

3. ఈరోజు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టి అంచనాలను వెల్లడించారు.

4. ప్రాథమిక మానవ హక్కులను కాపాడడంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం విఫలమైందని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వానికి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది.

## REV. BEATING RETREAT 2026

77వ గణతంత్ర దినోత్సవాల ముగింపును పురస్కరించుకుని బీటింగ్ రీట్రీట్ వేడుక ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్ వద్ద జరిగింది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. సాయుధ బలగాల వాయిద్య బృందాలు వందేమాతరం, భారత్ కే షాన్ ఏ వతన్, సారే జహాన్ సే అచ్చా లాంటి దేశభక్తి గీతాలతో

ప్రేక్షకులను అబ్బుర పరిచారు. ఈ వేడుకల్లో ఆపరేషన్ సిందూర్ పై భారత వైమానిక దళం సాయుధ బలగాల శౌర్యాన్ని, త్యాగాన్ని కీర్తిస్తూ కూర్చిన బాణీలను ప్రేక్షకులను వినిపించారు. భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన వాయిధ్య బృందాలు కూడా ఈ వేడుకలో పాల్గొన్నాయి.

NSD

**SC-UGC STAYS**

ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వాన్ని ప్రోత్సహించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రూపొందించిన నిబంధనలు , (Promotion of Equity in Higher Education Institutions) Regulations, 2026ను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది. జనరల్ కేటగిరీ పట్ల వివక్షత చూపే నిబంధనల గురించి న్యాయస్థానం కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ప్రముఖ న్యాయనిపుణులతో కూడిన కమిటీ ఈ నిబంధనలను పునఃపరిశీలించాలని సూచించింది. నిబంధనలు ప్రాథమికంగా అస్పష్టంగా ఉన్నాయని వీటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం 2026 నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేసే మూడు రిట్ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఈలోగా 2012 UGC నిబంధనలు అమలులో ఉంటాయని కోర్టు ఆదేశించింది.

NSD

**ECONOMIC SURVEY**

ఈరోజు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టి ప్రభుత్వ ఆర్థిక అంచనాలను వెల్లడించారు. దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2026 ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేయగా , 2027 ఆర్థిక సంవత్సరంలో ఈ వృద్ధి 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య ఉండే అవకాశం ఉంది.. ఆర్థిక సర్వే ప్రకారం , 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధి వేగాన్ని కొనసాగించింద ని సర్వే

పేర్కొంది. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం , వాస్తవ జీడీపీ వృద్ధి 7.4 శాతంగా ఉంది, ఈ వృద్ధికి ప్రధానంగా దేశీయ డిమాండ్ దోహదపడిందని ఆర్థిక నివేదిక వెల్లడించింది. ప్రైవేట్ వినియోగం మూలధన కల్పన ఆర్థిక విస్తరణకు మద్దతు ఇస్తుండగా , సరఫరా పరంగా సేవా రంగం కీలక పాత్ర పోషిస్తోంద ని సర్వే పేర్కొంది. ఉత్పాదక రంగ కార్యకలాపాలు బలోపేతం అయ్యాయని వ్యవసాయ రంగం స్థిరత్వాన్ని అందించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు , ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో వాణిజ్య అంతరాయాల కారణంగా ప్రపంచ ఆర్థిక వాతావరణం అనిశ్చితంగా ఉందని సర్వే ప్రముఖంగా ప్రస్తావించింది.

NSD

**FTA-SURVEY REACTIONS**

బీజేపీ పార్లమెంటు సభ్యుడు, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ అఖిలభారత వర్తకుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ , భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దేశంలోని చిన్న పరిశ్రమలకు ఇప్పటివరకు యూరోపియన్ యూనియన్ మార్కెట్‌ను పొందలేని అనేక ఉత్పత్తులకు ఆ విపణి లభిస్తుందని ఆయన అన్నారు. రాబోయే బడ్జెట్ సామాన్య ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉంటుందని కూడా ఆయన చెప్పారు.

NSD

**CEA-ECONOMIC SURVEY**

ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్ మాట్లాడుతూ , భారత్ భవిష్యత్తు వృద్ధి రేటు మూడు సంవత్సరాల క్రితం ఉన్న 6.5 శాతం నుండి 7 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. 2025-2026 ఆర్థిక సర్వేపై న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ , కోవిడ్‌కు ముందు వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉందని , 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 6.5 శాతంగా ఉందని , ఈ సంవత్సరం ఇది 7.4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు నాగేశ్వరన్ తెలిపారు.

బైట్ - నాగేశ్వరన్

NSD

**PM-FTA ATMNIRBHAR BHARAT**

ఇటీవల భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు అయిన సందర్భంగా, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం ఉత్పాదకత కలిగిన దేశం దిశగా - ఒక కీలకమైన ముందడుగు అని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో ఉత్పత్తిదారులు ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశ ప్రజాస్వామ్యం, ప్రజలు - ప్రపంచానికి ఆశాకిరణా లని, ఇప్పుడు ఈ దేశం అందరి దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

**బైట్ .. PM-FTA ATMNIRBHAR BHARAT**

NSD

**MEA-FISHERMEN**

భారత్, బంగ్లాదేశ్ దేశాలు ఈరోజు 23 మంది భారతీయ మత్స్యకారులను , 128 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులను వారి నౌకలతో సహా విడుదల చేసి స్వదేశానికి తిరిగి పంపించాయి. అంతర్జాతీయ సముద్ర సరిహద్దు జలాలు అనుకోకుండా దాటిన భారత మత్స్యకారులను ఇటీవల బంగ్లాదేశ్ అధికారులు అరెస్టు చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్ మత్స్యకారులను కూడా భారత అధికారులు అరెస్టు చేశారని , గత సంవత్సరం జనవరి డిసెంబర్‌లలో , భారతదేశం 128 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులను విడుదల చేయగా ఈ పరస్పర చర్య 142 మంది భారతీయ మత్స్యకారులను విడుదల చేయడానికి దోహదపడింది.

NSD

**BANGLADESH-WARNING**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిన్న తీవ్ర హెచ్చరిక జారీ చేసింది . ప్రాథమిక మానవ హక్కులను నిలబెట్టడంలో ప్రభుత్వం విఫలమైందని వచ్చే నెల జాతీయ ఎన్నికలకు ముందుగా తక్షణ దిద్దుబాటు చర్య తీసుకోవాలని కోరింది. తాత్కాలిక పరిపాలన ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో ఆ దేశంలో విఫలమైందని , ఇప్పటి వరకు బంగ్లాదేశ్ ప్రవర్తన రాబోయే ఫిబ్రవరి 12 ఎన్నికల విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తుతుందని ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్‌కు రాసిన బహిరంగ లేఖలో , ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ పేర్కొన్నారు. డిసెంబర్ 2025లో మీడియా కార్యాలయాలపై జరిగిన దాడులు , ఎడిటర్లపై వేధింపులు అల్ప సంఖ్యాక వర్గాలకు హత్యపై అమ్నెస్టీ తీవ్రమైన ఆందోళన తెలిపా రు. ప్రభుత్వ బలహీనమైన ప్రతిస్పందన మైనారిటీలు , జర్నలిస్టులు విమర్శకులను తీవ్ర ప్రమాదాలకు గురిచేసిందని పేర్కొంది.

NSD

**CJI LAUNCHED INITIATIVES**

న్యాయవ్యవస్థలో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం కేసుల పెండింగ్‌ను తగ్గించడం లక్ష్యంగా టెక్నాలజీ ఆధారిత పరిపాలనా కార్యక్రమాల శ్రేణిని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఈరోజు ప్రకటించారు. వివిధ హైకోర్టులతో CJI డిజిటల్ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఈ వ్యవస్థ కింద , ట్రయల్ కోర్టు ఆదేశాలు , హైకోర్టు ఆదేశాలు డిజిటల్‌గా నవీకరణ జరిగి కోర్టులలో ప్రతిబింబించనుండగా , హైకోర్టు, సుప్రీంకోర్టు స్థాయిలలో కేసుల పెండింగ్ సమగ్ర రిపోజిటరీని వెల్లడిస్తాయి. పరిపాలనా ప్రయోజనాల కోసం ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థను కూడా ప్రారంభించినట్లు ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు.

NSD

**GAURAV EP-I 29.01.2026**

**REV. BEATING RETREAT 2026**

Beating Retreat ceremony, marking the culmination of the 77th Republic Day celebrations was held at Vijay Chowk in New Delhi. The ceremony was attended by President Droupadi Murmu, Vice-President C.P.

Radhakrishnan, Prime Minister Narendra Modi, Defence Minister Rajnath Singh and Union Ministers.

The bands of the armed forces mesmerized the audience by playing tunes on patriotic songs such as Vande Mataram, Bharat Ke Shaan, Aye Watan, Aye Watan and Sare Jahan Se Acha. The ceremony also witnessed a special formation by the Indian Air Force band on Operation Sindoor, honouring the valour and sacrifice of the armed forces during the operation. It featured bands from the Indian Army, Navy, Air Force and Central Armed Police Forces.

The ceremony began with the Massed band's Kadam Kadam Badhaye Ja followed by melodious tunes by the Pipes and Drums band such as Atulya Bharat, Veer Sainik, Mili Jhuli, Nritya Sarita, Marooni, and Jhelum. The Central Armed Police Forces bands played Vijay Bharat, Hathrohi, Jai Ho and Veer Seepahi. Indian Air Force played tunes including Brave Warrior, Twilight, Alert, and Flying Star, while the Indian Navy band played the tunes including Namaste, Sagar Pawan, Matribhumi, Tejasvi, and Jai Bharati. Indian Army band played 'Vijayee Bharat', 'Aarambh Hai, Prachand Hai', 'Aye Watan, Aye Watan', 'Anand Math', 'Sugamya Bharat', and 'Sitare Hind'. This was followed by the Massed Bands which played tunes including 'Bharat Ke Shaan, Vande Mataram and Drummers Call. The event concluded with the ever-popular tune of Sare Jahan Se Acha played by the Buglers.

This year, the seating enclosures at Vijay Chowk were named after Indian musical instruments including Bansuri, Damaru, Ektara, Esraj, Mridangam, Nagada, Veena among others, highlighting the country's rich cultural heritage.

**<><>ANUPAM/PH/PALLAVI/1817 HRS**

**CJI LAUNCHED INITIATIVES**

Chief Justice of India Surya Kant today announced a series of technology-driven administrative initiatives aimed at enhancing operational efficiency in the judiciary and reducing pendency of cases. CJI launched a digital partnership with various high courts. Under the system, trial court orders and high court directions will be digitally updated and reflected across courts, creating a comprehensive repository of case pendency at both the high court and Supreme Court levels. The CJI also announced the launch of an integrated online payment system for

administrative purposes. To initiate a major security overhaul of the court complex, the CJI launched Park Authorisation Record Keeper (PARK), a new app that automates vehicle permissions and security protocols. Applicants can now submit requests online and track their status through the app.

**MEA-FISHERMEN**

India and Bangladesh have successfully concluded the release and repatriation of 23 Indian fishermen and 128 Bangladesh fishermen, along with their operable vessel today. External Affairs Ministry said in a statement that Indian fishermen who inadvertently crossed the International Maritime Boundary Line had been arrested by Bangladesh authorities recently. Bangladesh fishermen had also been apprehended by Indian authorities. Earlier in January and December last year, India had facilitated the release of 142 Indian fishermen, and released 128 Bangladesh fishermen in a reciprocal manner. The mutual exchange of fishermen and their vessels has been worked out keeping in mind the humanitarian and livelihood concerns of fishing communities on both sides. The well being of the Indian fishermen during their period of incarceration was monitored by the Indian High Commission, which provided them with warm jackets and ensured provision of essentials. External Affairs Ministry said that government attaches the highest importance to the safety, security and welfare of Indian fishermen.

**BANGLADESH-WARNING**

Amnesty International has issued a sharp warning to Bangladesh’s interim government yesterday, accusing it of failing to uphold basic human rights and urging immediate corrective action ahead of next month’s national elections. In an open letter to Chief Advisor Muhammad Yunus, Amnesty Secretary General Agnès Callamard said the interim administration has fallen short of its mandate to restore public trust, arguing that its conduct so far raises serious doubts about the credibility of the upcoming February 12 polls. Callamard criticised the continued misuse of the Anti-Terrorism Act against journalists and dissenters, describing the arrests of reporters Monjurul Alam Panna and Anis Alamgir in 2025 as arbitrary and politically motivated. She warned that suppressing critical voices during an election period undermines democratic participation and violates Bangladesh’s obligations under international law. The letter also faulted the authorities for failing to protect lives and freedom of expression amid rising violence. Amnesty pointed to the December 2025 attacks on media offices, harassment of editors, and the lynching of Hindu man Dipu Chandra Das, saying the government’s weak

response exposed minorities, journalists and critics to grave risks. “People must not fear for their lives for expressing their views,” Callamard said, adding that unlawful restrictions on speech and assembly are eroding public confidence in state institutions rather than restoring it. Despite Bangladesh being a signatory to key international human rights conventions, Amnesty said the interim government’s actions contradict those commitments. The organisation warned that unless authorities urgently guarantee rights to expression, association and security, the election process risks being tainted by repression and fear. Amnesty has called on the Yunus-led administration to immediately end the abuse of repressive laws, ensure accountability for violence, and create a safe, inclusive environment for political participation, warning that failure to do so would mark a continuation of rights abuses rather than the promised break from the past.

**FTA-SURVEY REACTIONS**

BJP MP and General Secretary of Confederation of All India Traders Praveen Khandelwal termed India-EU FTA as historical, Talking to Akashvani News, he said that through this FTA, country's small industries and many of its products, which were not getting the European Union market till now, will get that market. He also said that the upcoming budget will live up to the expectations of the common man.

**CEA-ECONOMIC SURVEY**

Chief Economic Advisor Dr. V. Anantha Nageswaran has highlighted that India’s potential growth rate has accelerated to 7 per cent, up from 6.5 per cent three years ago. Addressing the media in New Delhi on Economic Survey 2025-2026, Mr Nageswaran said that real GDP growth pre-COVID was 6.4 per cent and in Financial Year 2025 was 6.5 per cent and this year it is predicted to be 7.4 per cent. He added that private final consumption expenditure growth is 7 per cent for this year on top of 7.2 per cent last year. Mr Nageswaran said that the country is achieving these high growth rates, consumption and investment spending amidst a very moderate inflation environment.

BYTE- Nageswaran

**SC-UGC STAYS**

The Supreme Court today ordered that the University Grants Commission (Promotion of Equity in Higher Education Institutions) Regulations, 2026, be kept

in abeyance. The Court expressed certain reservations about the Regulations, which are being challenged as discriminatory towards general category. The Court suggested that the Regulations must be revisited by a committee comprising eminent jurists. The court observed that the Regulations are prima facie vague and are capable of misuse. A bench comprising Chief Justice of India Surya Kant and Justice Joymalya Bagchi was hearing three writ petitions which challenge the constitutionality of the 2026 Regulations. The Court issued notice to the Union and the University Grants Commission on the petitions, returnable on March 19. Till then, the 2026 Regulations are kept in abeyance. The Court further ordered that the 2012 UGC Regulations will operate in the meantime.

**ECONOMIC SURVEY**

Country's real GDP is estimated to grow by 7.4 per cent in the financial year 2026 and the growth is likely to range between 6.8 to 7.2 percent in the financial year 2027. This was projected in the Economic Survey presented by the Union Finance Minister Nirmala Sitharaman in the Lok Sabha today. According to the Economic Survey, the Indian economy has maintained strong growth momentum in the financial year 2026. The first advance estimates place real GDP growth at 7.4 per cent, with growth largely driven by domestic demand. Private consumption and capital formation continue to support expansion, while services remain the key contributor on the supply side. Manufacturing activity has strengthened, and agriculture has provided stability. The Survey highlighted that the global economic environment remains uncertain, shaped by geopolitical tensions, trade disruptions across major economies. While global activity has shown resilience in the near term, underlying vulnerabilities persist, including elevated fiscal pressures, fragmented supply chains, and an increased reliance on economic policy instruments for strategic purposes.